keratam.in www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 12 మే 2023 పేజీలు 08

## పాదెం వీరయ్యపై

# రేగా తీరు సరికాదు

- బిఆర్ఎస్ నాయకులు సభా మర్యాద నేర్చుకోవాలి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



3

## వ్యర్థాలు సేకరణ ప్రక్రియ

# నిరంతరాయంగా కొనసాగాలి

- ప్రజలు తడి, పొడి వ్యర్థాలు వేరు చేసేలా చర్యలు తీసుకోవాలి
- చెత్తను పంచాయతీ సిబ్బందికి అందచేయు విధంగా అవగాహన కల్పించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పంచాయతీరాజ్ అధికారులతో పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహణపై సమీక్షా సమావేశం



**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

ఇంటింటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పంచాయతీరాజ్ అధికారులతో పల్లె ప్రగతి తెలిపారు. కార్యక్రమాలు నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి వ్యర్థాలు వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందచేయు విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ట్రాక్టర్ లో తడి, పొడి వ్యర్థాలు వేయు విధంగా విభజించాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో వర్మి, తడి వ్యర్థాల ద్వారా సమకూరిన ఆదాయ, వ్యయ వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. వైకుంఠదామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. 4 వేలు దాటిన గ్రామ పంచాయతీలలో మృతదేహాలను బద్రపరచు ఫ్రీజర్లు, 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీలు వైకుంఠరధం సౌకర్యం ఉండాలని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛభారత్ గ్రామీణ్ పనులు పెండింగ్ లేకుండా చేయాలని చెప్పారు. సింగిల్పిట్లను డబులట్లుగా మార్చుట, సెప్టిక్ట్యాంకులను లీచ్ పిట్గా మార్చేందుకు ప్రతి మండలానికి 25 లక్ష్యాన్ని కేటాయించినట్లు చెప్పారు. కేటాయించిన లక్ష్యాలను రెండు వారాల్లో సాధించి మండల ప్రత్యేక అధికారి ధృవీకరణతో నివేదికలు అందచేయాలని యంపిడిఓలను ఆదేశించారు. లక్ష్యాన్ని సాధించడానికి పకడ్బంది కార్యాచరణతో పాటు చేయాలన్న సంకల్పం ప్రతి ఒక్కరిలో రావాలని చెప్పారు. మండల వారిగా ప్రగతిని సమీక్షించిన ఆయన పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తే ఫలితాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో మౌలిక సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో టీములు పర్యటించి నివేదికలు అందచేయాలని తెలిపారు. ఎంపిక చేసిన 102 గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు తదితర మౌలిక సౌకర్యాలు కల్పనపై విచారణ నివేదికలు సోమవారం వరకు పూర్తి చేయాలని చెప్పారు. వైట్ హౌస్ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసిన మొడికుంట, రామచంద్రాపురం, మోరంపల్లి బంజర, ఇరవెండి గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు



గుంతలు, కమ్యూనిటి ఇంకుడు గుంతలపై విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. నూతనంగా నిర్మించాల్సిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని ఏపిఓలను ఆదేశించారు. ఉపాధిహామి పథకం పనులకు కూలీలు పెద్దఎత్తున హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని యంపిడిఓలకు సూచించారు. బృహత్ పల్లె పకృతి వనాలు నిర్వహణలో లోపాలుండొద్దని చెప్పారు. నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు 431 పూర్తయ్యాయని, అసంపూర్తిగా ఉన్న మండలాలల్లో ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని డిఆర్డిఓకు, జడ్పి సిఈఓకు సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్లో చనిపోయిన మొక్కల స్థానంలో మొక్కలు నాటేందుకు గుర్తించిన ప్రాంతాల్లో ఈ నెలాఖరు వరకు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. రానున్న హరితహారంలో మొక్కలు నాటేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. అశ్వారావుపేట, భద్రాచలం, సారపాక, గౌతంపూర్ పంచాయతీలలో ప్లాస్టిక్ వ్యర్థాల ప్లాంట్లు ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. అలాగే గౌతంపూర్ పంచాయతీలో గోబర్ధన్ ప్లాంటు ఏర్పాటు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమా వేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, జడ్పి సిఈఓ విద్యాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు, యంపిడిఓలు, యంపిఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల సమస్యలపై

# సమరశీల పోరాటం

- మే 19,20,21 తేదీల్లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు
- అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం
- కంగాల బుచ్చయ్య భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం

2



## దొరకీ ఊడిగం చేసే నీకు

# కాంగ్రెస్ అనే హక్కు లేదు

- నిజాయితీకి నిలువుటద్దం ఐనా పాదెం వీరయ్యని విమర్శించే అర్హత నీకు వుందా ?
- టీపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బి శౌరీ

2

## విద్యార్థుల సమస్యలపై

# సమరశీల పోరాటం

- మే 19,20,21 తేదీల్లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు
- అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం
- కంగాల బుచ్చయ్య భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం



**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటానికి కార్యచరణ చేపట్టనున్నామని, మే 19,20,21 తేదీల్లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం తెలిపారు. స్థానిక జూలూరుపాడు మండల కేంద్రంలోని కంగాల బుచ్చయ్య భవన్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం హాజరై మాట్లాడుతూ మే 19,20,21 తేదీల్లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు కొత్తగూడెం పట్టణ కేంద్రంలో, టీచర్స్ భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 రోజులు పాటు జరిగే ఈ సమావేశాల్లో 100 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు పాల్గొనను న్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో విద్యా సంవత్సరం జూన్ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అనేక రాష్ట్ర, దేశ విద్యారంగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై తీర్మానాలు చేసి, ఆయా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేయబోతున్నామని అన్నారు. 2022-23 విద్యా సంవత్సరం పూర్తైనా కనీసం విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు కూడా చెల్లించలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారి లేని కారణంగా పాఠశాల విద్య గాడితప్పిందన్నారు. పదవతరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా వెనకబడిందన్నారు. జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్ఠ వేశాయని, మన ఊరు-మన బడి పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. అధికారులకు పేద విద్యార్థుల చదువుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు.

**ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో అర్హతల్లేని ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు**

ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో అర్హతల్లేని ప్రిన్సిపాళు ళ్, సిబ్బందితో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. యూజీసి నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలపై కాకతీయ విశ్వవిద్యాలయం సిడీసి అధికారులు కనీస తనిఖీలు నిర్వహించకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు. కాకతీయ యూనివ ర్సిటీ పరిధి డిగ్రీ విద్యార్థుల నుండి విచ్చలవిడిగా కోట్ల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలు తుంగలో తొక్కి,తరగతులు నిర్వహించకుండా, విద్యార్థులు తరగతులకు రాకపోయినా కనీస పట్టింపు లేకుండా, నకిలీ అధ్యాపకులతో కేవలం రీయిం బర్స్మెంట్ కోసమే కళాశాలలు నడుపుతున్నా రని అన్నారు. భవిష్యత్తులో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాలల ఎదుట ఆందోళనా కార్యక్ర మాలు నిర్వహిస్తామనీ, వాటి గుర్తింపు రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. 3 రోజులు పాటు జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడు బోడ అభిమిత్ర, నాయకులు గగన్, వికాస్, ప్రభు కళ్యాణ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## దొరకీ ఊడిగం చేసే నీకు

# కాంగ్రెస్ అనే హక్కు లేదు

- నిజాయితీకి నిలువుటద్దం ఐనా పొదెం వీరయ్యని విమర్శించే అర్హత నీకు వుందా ?
- టీపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బి శౌరీ



**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

ఎక్కడో మారుమూల గ్రామంలో బడి పంతులుగా జీవితాన్ని గడిపే అతి సామాన్యుడిని ఎమ్మెల్యే చేసింది కాంగ్రెస్ పార్టీ. రెండోసారి కూడ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేని చేసిన కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసి కన్న తల్లి లాంటి పార్టీని మోసం చేసిన నీచుడు రేగ కాంతారావు అని, అటువంటి విలువలు లేని కాంతా రావు నిజాయితీ పరుడు రాజకీయ విలువలు కలిగిన భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యని విమర్శించే హక్కు స్థాయి రేగాకి లేదని టిపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బి శౌరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1 2009లో సామాన్యుడిగా ఉన్న రెగాను ఎమ్మెల్యేగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, కష్టాల్లో ఉన్నపుడు అక్కున చేర్చుకొని రాజకీయ భిక్ష నీ పెట్టిన పార్టీ నీ మోసం చేసి రాత్రి కి రాత్రి దొర డబ్బు సంచులకి అమ్ముడుపో యి పార్టీ ఫిరాయించి అధికార మధం తో అక్రమ సంపాదనతో కన్ను మిన్ను లేకుండా వ్యవహరిస్తున్న రేగ కాంతారావు నీ రాజకీయంగా సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయి అని నీకు దొర పై అంత ప్రేమ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చెయ్యాలని జే.బి.శౌరి సవాలు చేసినారు. ఇకపై విలువలు, నిజాయితీ కలిగిన పొదేం వీరయ్యపై కానీ, కాంగ్రెస్ పార్టీ పై కానీ అవాకులు చవాకులు పలికితే సహిం చే ప్రసక్తే లేదని, ఇటువంటివి పునరావృతం ఐతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్పుతం అని రేగ కాంతారావుని జే.బి.శౌరి హెచ్చరించారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాపు కృష్ణ

**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి బిసి నాయకులు అకౌంట్ ఆఫీసర్ అమిరిశెట్టి నాగేస్వరరావు కూతురు వివాహ వేడుకలలో పాల్గొని వదువరులను ఆశీర్వదించిన టిబిజికెఎస్11మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, ట్రెజరర్ గోపుకుమార్, పిట్ సెక్రటరీ చెరిపల్లి నాగరాజు,విప్లవ్,సదానందం, గణేష్,వసంత్ తదితరులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల



**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

2023- 24 సంవత్సరానికి డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య తెలియజేశారు. ఇంటర్మీడియట్ మరియు తత్సవ అర్హత కలిగిన విద్యార్థులు డిగ్రీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 16-05-2023 నుండి ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియజేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ ఉమ్మడి జిల్లాలోని అత్యధిక సిజిపిఏతో %చీూాూజ ాా% గ్రేడ్ సాధించిందని బిఏ బీకాం బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లకు అవకాశం ఉన్నదని తెలియజేశారు

నోటిఫికేషన్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఫస్ట్ ఫేస్ 16 మే 2023 నుండి 10 తేదీ జూన్ 2023 వరకు రిజిస్ట్రేషన్. వెబ్ ఆప్షన్స్ 20వ తేదీ మే నుండి 11వ తేదీ జూన్ 2023 వరకు .16 జూన్ 2023 మొదటి విడత సీట్ల కేటాయింపు. సెకండ్ పేస్ రిజిస్ట్రేషన్స్ 16వ తేదీ జూన్ 2023 నుండి 26 జూన్



2023 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్స్ 16 జూన్ 2023 నుండి 27 జూన్ 2023 వరకు వెబ్ ఆప్షన్స్ 30వ తేదీ 2023న రెండో విడత సీట్ల కేటాయింపు. థర్డ్ ఫేస్ రిజిస్ట్రేషన్స్
1 జూలై 2023 నుండి 5వ తేదీ జూలై 2023 వరకు రిజిస్ట్రేషన్స్ కలవు 1 జూలై 2023 నుండి 6 జూలై 2023 వరకు వెబ్ ఆప్షన్స్ 10వ తేదీ జులై 2023 మూడో విడత సీట్ల కేటాయింపు కలదు 17 జూలై 2023 నుండి ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు ప్రారంభం జరుగును ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ యందు హెల్ప్ లైన్ సెంటర్ కలదు వివరాలకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య 9908222961, పి.విజయ్ కుమార్ సెల్ నెంబర్ 9441908635 కె.రాంబాబు సెల్ నెంబర్ 9550836631 సంప్రదించగలరు.

## డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యపై

# రేగా కాంతారావు తీరు సరికాదు

- బిఆర్ఎస్ నాయకులు సభా మర్యాద నేర్చుకోవాలి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

సభా మర్యాద లేకుండా ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేకు అధ్యక్షత ఇవ్వ కుండా అధికార పార్టీ విప్ అన్న అహం భావంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు దౌర్జన్యం చేసేందుకు ప్రయత్నం చేయడం సరైన చర్య కాదని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యానగర్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంలా భావించి గతంలో ఎవరు చేయని అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ చేసినట్టు ప్రచారం చేసుకోవడంతో పాటు గత 2 రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం 1 సీటు మాత్రమే దక్కించుకున్న పార్టీ నేడు భద్రాచలంలో కూడ గెలుపు మాదే అనడం హస్యాస్పదం అన్నారు. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ హయాంలో చేసిన ప్రణాళికలు, అందించిన సంక్షేమ ఫలాలు రేగా కాంతారావు మర్చిపొతే ఆయన నియోజకవర్గంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లిన కనపడతాయని, ఒకవేళ అవి ఆయనకు కనపడకపొతే ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న కంటి వెలుగు శిబిరంలో పరీక్ష చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని లేకుంటే అసెంబ్లీ స్పీకర్ కు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని జిల్లా అధికారులను హెచ్చరించారు. భద్రాచలాన్ని స్వార్థం కోసం మూడు ముక్కలు చేసిన బిఆర్ఎస్ పార్టీకి భద్రాచలం ప్రజలు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. మరొకసారి డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ కరీం పాషా, ఓబీసీ జిల్లా సెక్రటరీ బాలు భద్రరావు, యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్ సాయి పాల్గొన్నారు.






## శ్రీ రాఘవేంద్ర జ్యూయలరీని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణంలోని శాస్త్రి రోడ్‌లో వ్యాపారి చిరునోముల ప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర జ్యూయలరీని గురువారం కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపారి వనమాను సత్కరించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ బంగారం ధరలు వినియోగదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎస్‌వీఎన్ ఆచార్యులు, చిరునొముల కొండలరావు, బొందిల రాంబాబు,గంగుల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంపు పర్యవేక్షించిన రజాక్

**శామ్, మే11(కెరటం ప్రతినిధి)**

రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు సమ్మర్ క్యాంపును పర్యవేక్షించడం జరిగింది. జిఎం జక్కం రమేష్ ఆదేశాలతో ప్రతి సంవత్సరం లాగే సింగరేణి వ్యాప్తంగా నిర్వహణలో భాగంగా కొత్తగూడెం ఏరియాలో కూడా ఉద్యోగస్తుల పిల్లలతో పాటు , ఓసి ప్రభుత్వ ప్రాంతాలు గ్రామాలు పిల్లల కూడా, అథ్లెటిక్స్, హాకీ, వాలీబాల్ రుద్రంపూర్ గ్రౌండ్ నందు,3 ఇంక్లైన్ నందు కిక్ బాక్సింగ్, సాధన గ్రౌండ్ నందు ఫుట్బాల్ కోచులు రాము, నాగేందర్, కాసు హుస్సేన్ శిక్షణ ఇస్తున్నారు. ఈరోజు టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్పోర్ట్స్ సెక్రటరీ అజయ్, పిల్లలతో మాట్లాడడం జరిగింది. శిక్షణ, డైట్, రిజిస్టర్ ను తనిఖీ చేయడం జరిగింది. వారితో పాటు కోఆర్డినేటర్ శేఖర్, రాజు ,వినయ్, మోహన్ రెడ్డి,, అనుకురాజ్, సుంకర శ్రీనివాస్,అంతర్పుల శివ, నాగభూషణం , లక్ష్మణ్, కవిరాజ్ , రవి ,అభిలాష్త పాల్గొన్నారు.




## అవయవ దానంపై అవగాహనను కల్పించేందుకు 'రైజ్ ఎగైన్'

**హైదరాబాద్, మే11(కెరటం ప్రతినిధి)**

ప్రాణాంతకమైన అనారోగ్యంతో బాధపడుతున్న అనేకమంది రోగులకు తాజా జీవితాన్ని అందించడం కోసం అవయవాలను దానం చేయవలసిన అవసరం గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ జీవన్‌ధాన్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కలిసి 'రైజ్ ఎగైన్' పేరుతో అపోలో హాస్పిటల్స్ ఒక విస్తృత అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సభ్యులు ముత్తయ్య మురళీధరన్, డేల్ స్టెయిన్, ఉమ్రాన్ మాలిక్, హెన్రిచ్ క్లాసెన్, జట్టుకు చెందిన ఇతర సభ్యులతో పాటు అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్, సీఈఓ, వి.తేజేస్వీ రావు అపోలో హాస్పిటల్స్, డైరెక్టర్ – మెడికల్ సర్వీసెస్, డాక్టర్ రవీందర్ బాబు బీ తెలంగాణ, జీవన్‌ధాన్, సీఈఓ, డాక్టర్ స్వర్ణలత అపోలో హాస్పిటల్స్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్, డాక్టర్ పి.వి. నరేష్ కుమార్ అపోలో హాస్పిటల్స్, సీనియర్ కన్సల్టెంట్ రెనాల్ ట్రాన్స్‌ప్లాంట్, డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం, అపోలో హాస్పిటల్స్, కన్సల్టెంట్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్, డాక్టర్ ఆనంద్ రామమూర్తి, అపోలో హాస్పిటల్స్, కన్సల్టెంట్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ హెపాటో–ప్యాంక్రియాటికో–బిలియరీ (హెచ్‌పిబి) సర్జరీ, డాక్టర్ ఎల్ శశిధర్ రెడ్డి ఇంకా అవయవ గ్రహీతలు, వలంటీర్లు, వైద్యులు, ప్రజలు ఈరోజు జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో అవయవాలను దానం చేస్తామని, ఇతరులు కూడా ముందుకు వచ్చి వారి అవయవాలను దానం చేసేలా ప్రోత్సహిస్తామని ఒక ప్రతిజ్ఞ చేశారు.